# మానవ ఆత్మ యొక్క ఉన్నతమైన అవసరతలు

## The Higher Needs of the Human Soul

లేఖనం: మత్తయి 6:25-34

### ఉపోద్ఘాతం

దయచేసి కొండ మీద ప్రసంగానికి ఉపోద్ఘాతం, అను 1వ భాగంలో ఒకటవ పాఠాన్ని చదవండి. ఆహారం, భద్రత, లైంగికత్వం, సాంఘిక అంగీకరణ, సాధించుట మరియు మహిమ వంటి వాటి కొరకైన మన అవసరతలన్నియు సర్వశక్తిమంతుడైన దేవునిచేత మన "లోపలే నిర్మితమయ్యాయి." కంప్యూటర్ పరిభాషలో, ఇలా చెప్పవచ్చు -మనం గర్భమందు ఉన్న సమయంలోనే కొన్ని నిర్దిష్టమైన అవసరతలతో "అనుసంధానం" (hand-wired) చేయబడ్డాము. మనం ఈ అక్కరలను నేర్చుకోలేదు లేదా దత్తత తీసుకోలేదు. దేవుడు వాటిని మనలోనే పెట్టాడు. ఈ మానవత్వపు విషయాలను గూర్చి గ్రహించి తెలుసుకొనుటకు సామాజికశాస్త్రంలో పట్టభద్రులు కానవసరం లేదు. క్రొత్తగా జన్మించిన శిశువును మనం పరిశీలించగలం. ఆహారం, సాంఘిక భద్రత, సాధించుట మరియు మహిమ కొరకైన సంతృప్తిని పొందడాన్ని వారు త్వరగా నేర్చుకుంటారు. ప్రేమించే తల్లిదండ్రులు వారి పిల్లలకు సహకరించడానికి సంతోషపడతారు. స్వాభావికమైన అవసరతల సంతృప్తిని పొంది నిర్వహించటానికి నేర్చుకునే ఇవే ప్రక్రియలను దేవుని బిడ్డలు చేసేలా ఆయన సహాయం చేయుటకై పరలోకపు తండ్రి కూడా సంతోషంగా ఉంటాడు. మన వాక్య భాగంలో యేసు ప్రకటించిన గొప్ప సందేశాలలో ఇది ఒకటి.

మనం నేర్చుకోవడానికి లోకం మనకు "పాఠశాల గది" వలె ఉంది. మన "పాఠశాల గది" యొక్క స్థితి మన "ప్రపంచ దృక్పథం" చేత గొప్పగా ప్రభావితం చేయబడుతుంది. ఈ పాఠం మధ్యలో వేరే పాఠం నుండి తీసుకున్న భాగాన్ని దయచేసి చూడండి. మనం నేర్చుకున్న ప్రక్రియలలో గెలుపొందిన కొన్ని సందర్భాలలో, మనం విశ్వాసం మరియు ప్రేమ యొక్క ఉద్రేకాలను వృద్ధి చేసుకున్నాం. మన "పాఠశాల గది" లో వాతావరణం ఎల్లప్పుడూ స్నేహపూర్వకంగా ఉండకపోవచ్చు. ఇట్టి పరిస్థితులలో, మన స్వాభావిక అవసరతలలో ఒక దానికి సంబంధించి గాని లేదా మరెక్కువ వాటికి సంబంధించి గాని మనం సంతృప్తిపడి యుండకపోవచ్చు. ఈ రీతిగానే భయం మరియు కోపం అనేవి మన "ఉద్రేకవైఖరులుగా" మారతాయి.

ఒక నిర్దిష్టమైన అవసరత ప్రస్తుతముండకపోయిననూ, మనకు భయాన్ని మరియు కోపాన్ని ఉత్పత్తి చేసే పరిస్థితి ఈ ఉద్రేకాలను అక్రమమైనవిగా చేయగల్గును. దీని అర్థమేమిటంటే మనం అసలైన ప్రేరేపణ చేత భయానికి మరియు కోపానికి గురవుచున్నాం. మనం స్వాధీనపరచబడిన భయంతో కూడిన ఉద్రేకాలు మన జీవితాలలో పోరాటానికి కారణమై సంతృప్తి కోసమైన "అడుగుట, వెదకుట మరియు తట్టుట"ను కొనసాగించుటకు మన "స్వభావం" యొక్క సామర్థ్యపు శక్తిని తొలగిస్తాయి (మత్తయి 7:7,8). మనలో చాలామంది యొక్క భయాలు అంతరంగ పోరాటం ద్వారా బయటకు వ్యక్తమగుతాయి. "ఆందోళన" అనే పదానికి అర్థం ఇదే.

మన భౌతిక శరీరాలలో మనం నిలిచియుండగా ఆహారం, వస్త్రాలు, నివాసం మరియు లైంగికత్వం అనేవి మన జీవితాల కొరకైన అల్పమైన స్వాభావిక అవసరతలై యున్నవి (lower innate needs). అవి తాత్కాలికమైన అవసరతలు. అపొస్తలుడైన పౌలు కొరింథీ సంఘ సభ్యులకు తన పత్రికలో ఈ విషయాన్ని చెప్పాడు.

> *భోజనపదార్థములు కడుపునకును కడుపు భోజనపదార్థములకును నియమింపబడి యున్నవి; దేవుడు దానిని వాటిని నాశనము చేయును. దేహము జారత్వము నిమిత్తము కాదు కాని, ప్రభువు నిమిత్తమే; ప్రభువు దేహము నిమిత్తమే.* *1 కొరింథీ. 6:13.*

మన వాక్య భాగం యొక్క ఇరవై ఐదో వచనంలో ఉన్నతమైన అవసరతలపై యేసు మరింత ప్రాముఖ్యతను నొక్కి ఒక్కాణించాడు. అవి ఎంతో ప్రాముఖ్యమైనవి ఎందుకంటే అవి మన "నిత్య స్వభావం" యొక్క అభివృద్ధికి సంబంధించినవై యున్నాయి. మనం ధరించే వస్త్రాలకంటె మన శరీరం ఎంతో ప్రాముఖ్యమైనదని అర్థం చేసుకొనుటకై ప్రజలకు సమస్య లేదు; అయిననూ, జీవితం యొక్క ఇహలోక దశల కంటే జీవితం మరింత ప్రాముఖ్యమైనదని గ్రహించుటకు అనేక మంది ప్రజలకు సమస్య ఉన్నట్లు కనబడుతుంది. మన ఆత్మలు దేవుని యొద్ద నుండి వచ్చి మన భౌతిక దేహాలలో నివాసముంటున్నాయి. మన ఆత్మలు అపొస్తలుడైన పౌలు చేత "స్వభావములు"గా గుర్తించబడ్డాయి (ఎఫెసీ. 4:22-24). మత్తయి సువార్త ఐదో అధ్యాయంలో యేసు చెప్పిన వైఖరులను మరియు గుణలక్షణాలను మన "స్వభావములు" కలిగియుంటాయి. ఇది భౌతిక జీవితాన్ని మించిపోయే (transcend) మానవాళి యొక్క భాగమైయున్నది (2 కొరింథీ. 4:16-18). భూమి మీద మన జీవిత కాలంలో ఉన్నతమైన అవసరతల కొరకైన సంతృప్తిని మనం పూర్తిగా పొందము; కాని మనం నిరీక్షించగలం గనుక మనం సంతోషంగా ఉండగలము (రోమా 8:23-25). మనం నిరీక్షించగలం ఎందుకంటే దేవుడు మానవాళిని ఊహతో అలంకరించాడు (endowed). అయితే మనం దేవుని వాక్యాన్ని చదువుతూ దానిని ఉపయోగించాల్సిన అవసరం ఉంది. మన వాక్య భాగంలో "జీవము" అనే పదానికి వాడబడిన గ్రీకు పదం "సూకే" (psuche). "సూకే" ఎలా నిర్వచింపబడిందో తెలియజేసే లేఖనం క్రింద ఉంది.

> *దొంగ, దొంగతనమును హత్యను నాశనమును చేయుటకు వచ్చును గాని మరి దేనికిని రాడు; గొఱ్ఱెలకు జీవము (జోయె-ఒశీవ) కలుగుటకును అది సమృద్ధిగా కలుగుటకును నేను వచ్చితినని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని; మంచి కాపరి గొఱ్ఱెల కొరకు తన ప్రాణము (సూకే- psuche) పెట్టును.* *యోహాను 10:10,11.*

## పాఠం

మన పరలోకపు తండ్రి మననెలా సృజించాడో ఆయన ఎరిగియున్నాడని యేసు క్రైస్తవులమైన మనకు అభయమిస్తున్నాడు. ఆహారం మరియు ఇతర శరీర అక్కరల కొరకైన మన వ్యక్తిగత అవసరతలను గూర్చి ఆయన ఎరిగియున్నాడు. ఇంకా చెప్పాలంటే, మనం గనుక ఆయన రాజ్యాన్ని, ఆయన నీతిని వెదికినట్లయితే ఈ అవసరతలను దేవుడు తీరుస్తాడని మనకు అభయమివ్వటానికి యేసు గొప్ప వివరణ (great lengths) ఇచ్చాడు. దేవుని రాజ్యమును మరియు ఆయన నీతిని మన రెండవ అవకాశంగా చేసుకొంటే, మన మొదటి అవకాశం ఏమైయుండాలి? మన మొదటి అవకాశం మన అల్పమైన అవసరతలైయుంటాయి. ఇది అన్యుల (జనములు, దేవుని ప్రజలు కానివారు) అవకాశమైయున్నది. ఒక వేళ మన ప్రాథమిక అవసరతలను పొందాలనే ఆలోచనే (pursuit) మొదటిది గనుక అయితే, జీవితము యొక్క ఇహలోక దశలను గూర్చి చింతించునట్లు మన యొక్క ఎక్కువ సమయాన్ని మరియు ఎక్కువ శక్తిని ఉపయోగిస్తామని యేసు హెచ్చరించాడు. మనం వశపరచుకోలేని ఫలితం ఉన్న పరిస్థితులను గూర్చి మనం చిరచిరలాడుట కొనసాగిస్తాము. మనం తోటను నాటగలం కాని వర్షాన్ని కురిపించలేము.

25 మరియు 31 వచనాలలో "చింత" కొరకు వాడబడిన గ్రీకు పదం "మెరిమ్నావో" (merimnao). దీని అర్థమేమిటంటే "ఒక విషయాన్ని గూర్చి ఆందోళనగా ఉండటం" - మనసు చెదరగొట్టే సంరక్షణ (distracting care). దేవుని రాజ్యంలో ఒక వ్యక్తి కోసం భవిష్యత్తు కల్గియున్న దానిని గూర్చిన అతని సామర్థ్యతల నుండి అతడు ఆటంకపరచబడతాడు (distracted). ఆందోళన అంటే రేపు అనేది రాక ముందు, రేపటిని గూర్చిన భయము. మన గుణము యొక్క బలము కొరకు ఏ దినమునకు ఆ దినమే చాలినంత సవాలైయున్నదని యేసు హెచ్చరించాడు. మరుసటి రోజు యొక్క సవాళ్లపై దృష్టించుటకు ఒకని శక్తి యొక్క పటిష్టత లేని స్థితిలో ఆందోళన ప్రతిఫలమిస్తుంది. మన గుణాన్ని బలపరచడానికి జీవితంలోని సవాళ్లు పనిచేయు చుండగా, మనం మనస్సును చెదరగొట్టే వాటి వలన తప్పక బాధపడకూడదు. యేసు చెప్పాడు, సారాంశంగా, అల్పమైన సంగతులను బట్టి మన జీవితాలలో ఉన్నతమైన అవసరతలకు ఆటంకాన్ని పొందటం నిజంగా చాలా హాస్యాస్పదమైనది. మనపై పరిహాసం ఇలా ఉంది, "మీలో నెవడు చింతించుటవలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు?" మత్తయి 6:27.

ఒకని గుణానికి భయం యొక్క నీచ ప్రభావంపై ఉన్న మన గత పాఠాలను మనం పునఃపరిశీలన చేయవచ్చు. మన గుణం యొక్క బలం అనేది మన జీవితాలలో పరిస్థితులను బట్టి "చేయడానికున్న చిత్తము" (will to act) అనే మన శక్తికి మూలమైయున్నది. యుక్తం కాని ప్రపంచ దృక్పథమైన-"చెడ్డ కన్ను"ను కలిగి యుండటాన్ని బట్టి వచ్చే ఫలితమే గొప్ప చీకటి. ఆందోళన అనేది గొప్ప చీకటి యొక్క ఒక రూపమైయున్నది. 4వ భాగం యొక్క ఉపోద్ఘాతంలో ఉన్న పటాన్ని దయచేసి మరలా చూడండి. 1వ భాగం, రెండో పాఠం నుండి సంగ్రహించబడిన భాగం ఈ క్రింద ఉంది:

**మత్తయి 6:19-34. పటిష్టత** (integration) **అనేది వ్యక్తిత్వం యొక్క పరిస్థితి.** *పటిష్ట పరచబడిన వ్యక్తి యొక్క ఉద్రేక వైఖరులు సంతోషంగా (harmonious) ఉంటాయి. ఇది వారు గురిని చేరుటకు కలిగియున్న లక్ష్యాలను సాధించటానికి వారి ప్రయత్నాలను సఫలపరుస్తుంది. వారు కార్యం చేయటానికి మనస్సు, హృదయం మరియు ప్రవర్తన అనేవి తమ చిత్తానికి/ఇష్టానికి సహాయం చేస్తాయి. మనలో దేవుడు ఉంచిన అవసరతలను తీర్చుకొనుటకై మనం చేసే చర్యలలో ఇది కష్టమైనది. ఒక వ్యక్తి గనుక పటిష్టవంతమైన వ్యక్తిత్వాన్ని కలిగియుంటే అతడు లేక ఆమె విజయం గలవారుగా ఉంటారు. విశ్వాసం అనే ఉద్రేకము మరియు ప్రేమ అనే ఉద్రేకము వృద్ధి అవుతాయి. ఇలా కాకుండా మరొక విధంగా అయితే, వారు మోసం కలిగియుంటే -సంతృప్తి దొరకదు, తద్వారా భయము, కోపము అనేవి ప్రతిఫలంగా వచ్చే ఉద్రేకాలై యున్నవి. ఈ ఉద్రేకాలే మన వ్యక్తిత్వాన్ని నిర్మిస్తాయి. ప్రజలు వాస్తవికతను ఎలా చూస్తారో దానిని గూర్చిన "మంచి దృష్టి" యొక్క విలువను యేసు బోధించాడు. కొంతమంది దీనిని ఒకని "ప్రపంచ దృక్పథము" అని పిలుస్తారు.*

*ఒకని దృక్పథం గనుక కేవలం "భూమి మరియు ఇక్కడి సమయము" మాత్రమే అయితే భౌతికమైన వాతావరణానికి సంబంధించి వారి ఉద్రేకాలను వృద్ధి చేసు కుంటారు. వారికి, యౌవ్వనము చాలా గొప్పది గాను, మధ్య వయస్సు ఒక పోరాటం గాను మరియు వృద్ధాప్యం చాలా కష్టం గాను ఉంటుంది. వారు విచ్ఛిన్నత (disintegration) ను కలిగియుండటాన్ని బట్టి ఆందోళనతో వచ్చు నష్టాలే ఫలితాలై యుంటాయి. అయిననూ, ఒక వ్యక్తి తన భౌతిక పరిస్థితులకు దేవుని రాజ్యాన్ని చేర్చుకొన్నట్లయితే తన అవసరతల సంతృప్తి కొరకు ఓ పెద్ద ఆత్మీయ విశ్వాన్ని తెరిచి నట్లే. భౌతిక లోకం మరియు ఒకని భౌతిక శరీరం కేవలం "ఇప్పటి విషయం"గా మారతాయి. "మంచి దృష్టి" అంటే "విశ్వాసద్వారము." సమయానికి మించిన సుసాధ్య ములను "విశ్వాస ద్వారము" తెరుస్తుంది. మరణము దాని గొప్ప శక్తిని పోగొట్టుకుంది (హెబ్రీ. 2:14,15). ఇది భూమ్యాకాశాల సృష్టికి కారణభూతుడైన వానికి ధైర్యంగా సేవచేయటానికి ఒక వ్యక్తిని విడిపిస్తుంది.*

**సంగ్రహము ముగించబడినది.**

దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ప్రకారం మన జీవితాలు (సూకే -psuche) ఆందోళన నుండి విడుదల పొందగలవు. ఈ వర్తమానం క్రైస్తవుల రాజు మరియు ప్రధాన యాజకుని దగ్గర నుండి వచ్చిన వర్తమానము. మనం సభ్యులుగా ఉన్న సంఘ శిరస్సు యొక్క ప్రతి పదంలో/ మాటలో మనం తప్పక విశ్వాసాన్ని కలిగియుండాలి (ఎఫెసీ. 1:22,23). క్రైస్తవులమైన మనం మనల్ని మనం పరీక్షించుకొని చింతించు చున్నామో లేదో తెలుసుకోవాలి. మనకి మనం

యదార్థపరులమైతే మనలో చాలా మంది మనం చింతించే వాటిని గూర్చిన కొన్ని సంగతులను మన జీవితంలో కనుగొంటాము. మన వాక్య భాగంలో యేసు మాటల చేత మనం ఒప్పింపచేయ బడినప్పుడు, మొదట మనం చింతించటం అనవసరమైందని మరియు రెండవదిగా మనం చింతిస్తున్నామనే వాస్తవాన్ని మనం బాగా పరిగణించాల్సిన అవసరముందని తెలుసుకుంటాము. క్రైస్తవులు ఆందోళనతో బాధపడేది ఏదైనా ఉన్నట్లయితే (ఏమీ ఉండదు) అది మనం చింతిస్తున్నామనే వాస్తవమైయుంటుందే తప్ప మరొకటి కాదు. దానిని మనం తప్పక ఆపివేసి మనలో ప్రతి ఒక్కరూ మన చిత్తంలో ఉన్న "ఆఫ్/ఆన్ స్విచ్" ను పట్టుకోవాలి.

అయితే, మన "స్వభావము"ను విచ్ఛిన్నం చేసే (disintegrate) విషయాలను గూర్చి మరియు మనం ఏమవ్వాలనుకుంటున్నామో దానిని దోచుకునే ఆ విషయాలను గూర్చి మనం ఏమి చేయాలి? మనకి జవాబు తెలుసు. "మొదట దేవుని రాజ్యమును ఆయన నీతిని వెదకుడి." అనేది యేసు ఇచ్చే "నిష్కాపట్య దృష్టి" (single eye) తో కూడిన జవాబు. మరొక జవాబు లేదు. మనకు ఈ జవాబును ఇచ్చేలా మరియు మనం ఆందోళన నుండి విడిపించబడటం సాధ్యమయ్యేలా దేవుడు యేసును ఈ లోకంలోనికి పంపించాడు. ఆందోళన అనేది భౌతికంగా మరియు ఆత్మీయంగా చంపేదైయున్నది.

దేవుని రాజ్యము మరియు ఆయన నీతికి సంబంధించిన మన వాక్య భాగంలో ఇప్పటికే యేసు తన ప్రసంగంలో ఏమి చెప్పాడో పరిశీలన చేద్దాం.

1. "ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; **పరలోక రాజ్యము వారిది.**" మత్తయి 5:3. మన అభ్యాసంలో 2వ భాగం, ఒకటో పాఠంలో ఈ ఉద్రేక వైఖరిని మనం అభ్యసించాము. ఇది సాధించే నిమిత్తం నేర్చుకునే కోరిక గల వ్యక్తి యొక్క వైఖరియై వుంది. యేసుక్రీస్తు వ్యక్తిత్వానికి సంబంధించి వారు దీనులగునట్లు ఏమి చేయునో దానికి మార్చుకోవటం చేత తమ్మును తాము తిరిగి నూతనపరచుకోవాలని కోరుతున్నారు. ఈ వైఖరితో మనలోనే మనం రాజ్య సంస్కృతిని కలిగియుంటామని యేసు వాగ్దానం చేసాడు (లూకా 17:21). ఇంకా వివరంగా చెప్పాలంటే, మనం ఆత్మ విషయమై దీనులైయుండ నేర్చుకున్నాం గనుక మనం మనలోనే సంతోషంగా ఉంటామని ఆయన చెప్పాడు. మనం సంతోషంగా ఉండటానికి లేదా చింతించటానికి మనకు అవకాశాలున్నాయి. ఇది ఒక అవకాశం (choice). దేవుడు మానవాళికి అవకాశాన్ని ఇచ్చాడు. ఇది ఆదామును మరియు హవ్వను సమస్యలో పడద్రోసింది. వారు పాపం చేసిన తర్వాత దేవుడు కన్పించినప్పుడు వారు చాలా ఆందోళనగా మారారు (ఆది. 3:8). దేవుని రాజ్యమును మరియు ఆయన నీతిని వెదకుటను బట్టి సమస్య నుండి బయటపడటానికి అవకాశం యేసు ద్వారా క్రైస్తవులకు ఇవ్వబడింది. ఆందోళన అనేది ఒక పెద్ద సమస్య.

2. "**నీతి కొరకు ఆకలిదప్పులు** గలవారు ధన్యులు; వారు తృప్తిపరచబడుదురు"; మత్తయి 5:6. నీతి కొరకు ఒక బలమైన కోరిక అనేది యేసు బోధించిన వైఖరి. నీతి అనేది ప్రవర్తన విభాగానికి చెందినదై యుండగా, నేర్చుకోవడంలో మూడవ స్థాయిని గూర్చి మనం మాట్లాడుతున్నాము. మన మనస్సులలో మరియు హృదయాలలో మనం నేర్చుకున్నది మన వ్యక్తిత్వంలోను మరియు మన గుణంలోను అమర్చబడేదిగా మారుతుంది (internalized). అదే మన "స్వభావము." మనలో నుండే మన ప్రవర్తన బయటకొస్తుంది (మత్తయి 7:24). మనల్ని బలపరిచే మన ప్రవర్తన యొక్క అనుభవం నుండి ప్రతిస్పందన కూడా ఉంటుంది. మనం ప్రేమించబడే నిమిత్తం మనం ప్రేమిస్తాము (1 యోహాను 4:16,17). మన ప్రవర్తనలో మన అభిలాషకు తిరిగి బలాన్ని ఇస్తాము. సరియైన ప్రవర్తనను సాధకం చేయడమనేది ప్రాముఖ్యమైన విషయం. అందుకే దేవుడు తన నీతిని యేసు జీవితం ద్వారా మరియు ఆయన బోధల ద్వారా మనకు బయలుపరిచాడు (రోమా 1:17). క్రైస్తవులు దేవుని నీతికి దాసులుగా మారతారు (రోమా 6:19). ఈ ప్రక్రియలో దేవుని నీతి మన హృదయాలలోనికి అమర్చబడుతుంది (రోమా 10:6-8). మన జీవితాలు దేవుని నీతి చుట్టూ పటిష్టపరచబడినప్పుడు, మనలో నుండి ఆందోళన మాయమవుతుంది. అప్పుడే మనం నింపబడగలం, ఎందుకంటే మనం ధైర్యవంతులమైన ప్రజలమవుతాము. మన స్వాభావిక అవసరతల కొరకు సంతృప్తిని పొందటంలో ఉన్న మన వాతావరణంలో మనం ముందుకు సాగిపోతాము. మనం ఇతరుల కొరకై ఉప్పు మరియు వెలుగుగా మారతాము, ఎందుకంటే మనం పూర్తిగా వెలుగుతో నింపబడ్డాం (మత్తయి 5:13-16; 6:22). దేవుని నీతి కొరకు మనం ఆకలిదప్పులనే వైఖరిని కలిగియున్నాం గనుక మనం "ఆశానిగ్రహము"ను నిర్వర్తిస్తాము (1 థెస్స. 5:8).

3. "నీతినిమిత్తము హింసింపబడువారు ధన్యులు; **పరలోక రాజ్యము వారిది**" మత్తయి 5:10. ఇది మన నుండి ఆందోళనలో చివరి మూలకాలను తొలగించు వైఖరి. మన నీతిని బట్టి హింసను అంగీకరించటానికి మనల్ని మనం క్రమశిక్షణలో పెట్టుకుంటామనే వాస్తవం మనం చింతిచడం మానివేసామని సూచిస్తుంది. మనం దేవుని నీతి కొరకు నిలబడటానికి ధైర్యాన్ని కలిగి యున్నాము. ఎంత గొప్ప విజయం!

4. "శాస్త్రుల నీతి కంటెను పరిసయ్యుల నీతి కంటెను మీ నీతి అధికము కాని యెడల మీరు **పరలోక రాజ్యములో** ప్రవేశింపనేరరని మీతో చెప్పుచున్నాను." మత్తయి 5:20. ఆత్మ విషయమై దీనులైన వైఖరిని క్రైస్తవులు కలిగియున్నారు. మనం క్రీస్తు దగ్గర నేర్చుకొనేవారము, మరొక మాటలో మనం క్రీస్తుకు శిష్యులమైయున్నాము. అక్షరార్థపదమైన నీతి కొరకు

అనగా దేవుని సరియైన -జ్ఞానమును (right-wise-ness) గూర్చి మనకు బలమైన ఉద్రేకాలున్నాయి. నీతి సాధకమును వెంబడించే హింసను మనం అంగీకరిస్తాము. అంటే మనం లోకం కంటే పైన జీవిస్తాము. ఇప్పుడు -దేవుని రాజ్యము మనదే. మోషే ధర్మశాస్త్రం యొక్క నీతిని మన అంతర్యము (inside out) నుండి నెరవేరు స్తాము (మత్తయి 5:17-20). మనం, అన్యులు చింతిస్తున్నట్లుగా చింతించడం మానివేసాం. అంటే మనం నమ్ముతున్న దానిని దేవుడు మనకు అనుగ్రహి స్తాడని తెలుసుకున్నాం (మత్తయి 6:30-32). మన భౌతిక అవసరతలను నిర్వర్తించడానికి పనిచేయడం ఆపివేసామని దీని అర్థం కాదు (1 థెస్స. 4:11,12).

## సారాంశం

చింతిస్తున్న జన సమూహాల ఉపయోగార్థం యేసు ఈ పాఠాన్ని బోధించాడు. యేసు మరొక ఆత్మీయ నియమాన్ని స్థాపించిన తర్వాత ఈ పాఠం ఆయన చేత బోధింపబడింది. నీ ధనమెక్కడ నుండునో అక్కడే నీ హృదయం, ఉద్రేకాలు ఉంటాయి అని ఈ నియమం చెప్పియున్నది. మన ధనానికి క్షేమకరమైన చోటు కేవలం దేవునితోనే ఉందని చూపించటానికి ఆయన ఈ నియమాన్ని ఉపయోగించాడు (1 పేతురు 1:4,5). మనం గనుక మన నిధిని మరొక చోట ఉంచడానికి ప్రయత్నిస్తే, మనం దాని భద్రతను గూర్చి చింతిస్తాము. యేసు స్వభావంతో జీవితాన్ని అభివృద్ధి పరచు కోవడం అనేది ఒక స్వాస్థ్యము (నిధి, ఐశ్వర్యము). ఈ పాఠంలో ఉన్న వాక్య భాగం ఆయన ప్రసంగంలో పైన చెప్పబడిన వాక్యం యొక్క మరొక కోణమైయున్నది. ఇది ఒక వ్యక్తి యదార్థతతో ఉండేలా మారటం ఎలా అనే దాని గూర్చి ఉంది - పటిష్టపరచబడిన "స్వభావము" యొక్క ప్రతిఫలం.

మన ఐశ్వర్యాన్ని ఎక్కడ దాచుకోవాలో అని మనం తీసుకునే నిర్ణయం -ఏ యజమానిని మనం సేవిస్తామో అనే సంగతిని తెలియజేస్తుంది. అంటే మన నిర్ణయాన్ని బట్టి మనం సేవించాలనుకుంటున్నది దేవునినా లేక ధనాన్నా అనేది తెలుస్తుంది. మనం గనుక పూర్తిగా నిర్ణయించుకోకపోతే మనం రెండిటిని సేవించటానికి ప్రయత్నిస్తాము కాని అది పనిచేయదు. మన "స్వభావము" లో మనం విచ్ఛిన్నతను కలిగియుంటాము ఎందుకంటే మన ఉద్రేకాల కేంద్ర బిందువు ఒక గురి నుండి మరొక గురికి వెళ్తుంది. ధనదేవతను తన యజమానిగా సంపూర్తిగా నిర్ణయించుకొన్న వ్యక్తి బహుశ రెండింటిని సేవించాలని ప్రయత్నిస్తున్న ప్రజల కంటే భూమి మీద మంచి జీవితాన్ని జీవిస్తాడు. అయినప్పటికిని, లూకా 12:13-21లో పెద్ద పెద్ద కొట్లు కట్టించిన ధనవంతుని వలె, దేవుని రాజ్యంలో వారికి భాగముండదు. దేవుని చిత్తాన్ని తన యజమానిగా సంపూర్తిగా కోరుకొను వ్యక్తి ఈ జీవితంలో బాగానే ఉంటాడు ఎందుకంటే అతడు లేక ఆమె నిష్కాపట్య దృష్టి (single eye) అనే లక్ష్యాన్ని కలిగి యున్నారు. దేవుని రాజ్యంతో పాటుగా అదే సమయంలో దేవుని చిత్తాన్ని వెదకటం ఎలాగో యేసు యొక్క మాదిరి ప్రార్థన నుండి మనం నేర్చుకుందాము (మత్తయి 6:10).

తినటం, త్రాగటం మరియు ధరించటం కంటే మరి ఎక్కువ జీవితాన్ని గూర్చి ఉంది. మన ఐశ్వర్యాన్ని గూర్చి ఉండే ఉద్రేకం మనలో ఒక భాగమే. అలాగే దేవుని బిడ్డ వలె ఆయనకు సంబంధించిన ఒక భాగం మనలో ఉంది. మనం ఆయనను వెదకుతాము. ఆత్మీయ రాజ్యంలో ఉన్న భద్రత కొరకై మనకు అభయమివ్వడానికి ఒకవేళ ఆయన ఎంతో చేసినట్లయితే, భౌతిక రాజ్యంలో ఆయన మనల్ని అల్ప స్థితిలో ఉంచుతాడని తలంచటం నిజం కానట్లు కన్పిస్తుంది. "ఆకాశ పక్షులు" దేవుని చేత సంరక్షించబడుతున్నాయి, అయిననూ వాటికి నిత్యత్వంలో స్థానం లేదు. దేవుని యొద్ద నుండి వచ్చిన ఆత్మలను కలిగియున్న మన గూర్చిన సంరక్షణను దేవుడు తీసుకుంటాడని ఋజువు చేయడానికి ఇది చాలు.

దేవుని కుమారునిగా నిత్యత్వం కొరకు మనలోని భాగం నిర్దేశించబడింది. అయితే మనం పరలోకంలో నిధులను దాచుకోదలిస్తే ఇప్పుడు ఈ జీవితంలో ఈ భాగం దేవుని రాజ్యమును మరియు ఆయన నీతిని తప్పక వెదకాలి. సులభమైన మానసిక శాస్త్రంలో మన యొక్క వాస్తవ భాగాన్ని గూర్చి మనం ఒక స్పష్టమైన దర్శనాన్ని కలిగియుండాలని యేసు చెప్తున్నాడు, కేవలం తిని త్రాగే భాగం కాదు (2 కొరింథీ. 4:16-18). నిత్యత్వంలో దేవుని కుమారులుగా మనలను గూర్చిన స్పష్టమైన దర్శనం మనకవసరం. యేసు యొక్క వైఖరులను అభివృద్ధి పరచుకోవడమే ఒక నిజమైన ఐశ్వర్యమని మనం గ్రహించాల్సి ఉంది, ఎందుకంటే అవి ఇప్పుడు లాభకరమైనవి మరియు నిత్యత్వంలో మనకవసరమైయున్నవి (లూకా 18:29, 30).

## చర్చ కోసం ప్రశ్నలు

1. ప్రజలు నేర్చుకోవాల్సిన అవసరం లేని కొన్ని అవసరతలను పేర్కొనండి. ఈ పాఠంలో ప్రస్తావించబడని వాటిని కొన్నిటిని మీరు ఆలోచించగలరా?
2. ప్రపంచంలో ఉన్న మన వాతావరణం ఏ భావంలో మనకు పాఠశాల గదియై యున్నది?
3. భయం మరియు కోపం అనేవి మన వ్యక్తిత్వం మరియు గుణం యొక్క భాగంగా ఎలా మారతాయి?
4. "ఆహారము కంటె ప్రాణమును, వస్త్రము కంటె దేహమును గొప్పవి కావా?" అనే అలంకార ప్రశ్నను యేసు అడిగినప్పుడు ఆయన ఉద్దేశమేమిటి?
5. ఆందోళన(anxiety)ను వివరించండి.

6. దేవుని రాజ్యాన్ని మరియు ఆయన నీతిని మన మొదటి అవకాశంగా చేసుకోకపోతే, మన "స్వభావము"నకు ఏం జరుగుతుందని యేసు చెప్పాడు?
7. పటిష్టపరచబడిన వ్యక్తిత్వాన్ని మరియు గుణాన్ని కలిగియుండుటను బట్టి కలిగే ప్రయోజనం ఏమిటి?
8. పటిష్టపర్చబడిన వ్యక్తిత్వానికి మరియు గుణానికి ఉన్న గొప్ప శత్రువుకు పేరు పెట్టండి.
9. ఒకని "ప్రపంచ దృక్పథం" అతని స్వభావం యొక్క విచ్ఛిన్నత (disintegration) కు ఎలా సంబంధించిందిగా ఉంటుంది?
10. క్రైస్తవులమైన మనం ఆందోళనతో బాధపడుతున్నామో లేదో ఎలా తెలుసుకోగలం?
11. ఆందోళనను జయించడానికి యేసు యొక్క ఒకే ఒక్క జవాబు ఏమిటి?
12. ఈ పాఠంలో ఉన్న వాక్య భాగానికి ముందున్న యేసు ప్రసంగంలో దేవుని రాజ్యాన్ని గూర్చి మరియు ఆయన నీతిని గూర్చి యేసు బోధించిన దానిపై సారాంశంతో కూడిన వివరణను వ్రాయండి.